www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY
మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 158 బుధవారం, ఫిబ్రవరి 28 2024 వెల : 3 రూ/.. పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

### మరో రెండు

# గ్యారెంటీలకు శ్రీకారం

- అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, 500కే సిలిండర్ పథకాలు
- సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం
- సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,క్విక్ టుడే :** కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనక డుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లల్లో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవెళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా

### నేటినుంచి

# ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిమిషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్




**హైదరాబాద్,క్విక్ టుడే :** నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబందన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది

మిగతా 3లో...

### ప్రభుత్వమంటే

# రియల్ వ్యాపారం కాదు

- మిషన్ భగీరథ లో లాభం వెతికేవాడు సీఎం కావడం దురదృష్టం
- కాళేశ్వరం పై అసెంబ్లీలో సాక్ష్యాలతో వివరించాం
- మూడు నెలల్లోనే వేల కోట్ల అప్పులు ఎందుకు తెచ్చారు...?
- మీ హామీలే మీకు ఉరితాళ్లుగా మారుతాయి
- నా ఎత్తు గురించి మాట్లాడితే మీ ఎత్తు గూర్చి మాట్లాడాల్సి వస్తోంది
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం




**హైదరాబాద్,క్విక్ టుడే :** ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదు. ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూసుకోరు. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం పెట్టే ఖర్చులో కూడా లాభం తీయాలనుకునేవారు వ్యాపారులు అవుతారు తప్ప పాలకులు కారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యా రు. సీఎం మిషన్ భగీరథపై మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో లాభం వెతికేవాడు ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమన్నారు.
ప్రజలకు నిరంతరం సురక్షితమైన మంచినీరు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చింది. దేశంలో ఎవరికీ సాధ్యం కాని విధంగా వంద శాతం ఇండ్లకు నల్లాల ద్వారా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయడం సాధ్యమయింది. ఇది ప్రభుత్వానికి లాభం తెచ్చే పని కాదు కాబట్టి, ఈ మిషన్ భగీరథ దండుగ అని రేవంత్ రెడ్డి మాట్లాడడం అత్యంతశోచనీయమన్నారు. మిషన్ భగీరథ కోసం మా ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తే, దాన్ని రూ.50 వేల కోట్లకు పెంచి చెబుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఏం లాభం తెచ్చారని, దానికి తెచ్చిన అప్పుకు

మిగతా 3లో...

### 1న చలో మేడిగడ్డకు

# బీఆర్ఎస్ పిలుపు

- కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం
- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- బిఆర్ఎస్‌ను బద్నాం చేసే క్రమంలో రైతు ప్రయోజనాలకు దెబ్బ
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,క్విక్ టుడే :** కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే పరయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు

మిగతా 3లో...



### తెలంగాణలో మూడు చోట్ల

# ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టబడులు వచ్చాయి
- ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

వివరాలు 4లో

### ఓటుకు ఆధార్

# తప్పనిసరి కాదు

### స్పష్టం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** ఓటర్ నమోదుకు ఆధార్ తప్పనిసరి కాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆధార్ కార్డు లేకపోతే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించకోకుండా ఆపబోమని తృణమూల్ కాంగ్రెస్ బృందానికి స్పష్టం చేసింది. ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఏ ఇతర

మిగతా 3లో...

### ఫిర్యాదుల పరిష్కారానికి

# ప్రత్యేక కమిటీ

- ప్రజావాణిపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా
- ప్రతీ వారం రెండు రోజుల పాటు ప్రజావాణి
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ప్రజావాణి విజ్ఞాపనలపై సచివాలయంలో సమీక్షా

వివరాలు 3లో



# ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

- దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి
- దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి కృషి
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు శంకుస్థాపన

వివరాలు 4లో

# రాష్ట్ర ప్రభుత్వానికి ఆలేరు ప్రజల తరపున కృతజ్ఞతలు

### -ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వనికి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రోజు రాష్ట్ర సచివాలయంలో 500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. జీవో రిలీజ్ చేసినందుకు గ్యారెంటీల అమలుకు దశ దిశ నిర్దేశం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గుండాల ఎంపీడీవో ను సన్మానించిన గుండాల వైస్ ఎంపీపీ



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన దేవిక ను గుండాల మండల వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ధారా సైదులు, నత్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

### గుండాల, ఆళ్లపల్లి, కొమరారం, బోడు పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి (క్విక్ న్యూస్) :** ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. మంగళవారం ఆయన ఇల్లందు సబ్ డివిజన్‌లోని ఏజెన్సీ



ప్రాంతాల్లోని గుండాల, ఆళ్లపల్లి, కొమరారం, బోడు పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

# నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో మంగళవారం రోజున నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 27నుంచి 29 వరకు మూడు రోజుల పాటు ఈ మహోత్సవాలు జరుగుతాయని పూజారి వేణుగోపాలాచార్యులు తెలిపారు. గణపతి పూజ, పుణ్యాః హచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతామూర్తుల ఆశీస్సులు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగు, తాగునీరు అందించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు కే హరిశ్చంద్ర మాట్లాడుతూ.. నవోపేట రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించాలి. అసంపూర్తిగా వదిలేసిన దేవాదుల కాలువ పనులను పూర్తి చేయాలి. వేసవి ఎద్దడి నుండి మిషన్ భగీరథ తాగునీరు అందించాలి. విద్యుత్ సమస్యను పరిష్కరించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యక్తికి 200 రోజుల పని దినాలను కల్పించాలి. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేయాలి. కొత్త రుణాలు మంజూరు చేయాలి. ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి అని పలు డిమాండ్లను చేశారు. ధర్నా అనంతరం ఎంఆర్ఓ జలజ కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిపిఐ మండల రైతు సంఘం నాయకులు అత్తర్ పాత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమురయ్య, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు బి శీను, మండల కార్యవర్గ సభ్యులు జి వెంకన్న, జోసెఫ్, స్వామి, సత్యనారాయణచారి, భిక్షం, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంపై కలెక్టర్ గౌతమ్ ప్రత్యేక సమావేశం



**మేడ్చల్, క్విక్ టుడే :** 2024 సంవత్సరానికి హరితహారంలో భాగంగా లక్ష్యాలను అధిగమించేలా అధికారులు పనిచేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ తన చాంబర్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా కార్యచరణ ప్రణాళిక పై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో గత సంవత్సరం ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలలో భాగంగా మొక్కలు నాటేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడానికి అవసరమైన స్థలాలను గుర్తించాలని, హరిత నిధిలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుకున్నారు. గ్రామాలలో ఖాళీ స్థలాన్ని గుర్తించి గ్రామ పంచాయతీలకు ఇచ్చిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ జానకి రామ్, పరిశ్రమ శాఖ అధికారి, పి డి డి ఆర్ డి ఓ సాంబశివ రావు, ఉద్యానవన శాఖ అధికారి నీరజ గాంధీ, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఉమెన్స్ కాలేజీకి జీకే పుస్తకాలు అందజేత

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 27 (క్విక్ టుడే) :**

కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల లైబ్రరీకి మంగళవారం జీకే పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ సీఈవో ఎంవీ గోన రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యామ్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ




అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఉమెన్స్ కళాశాల లైబ్రేరియన్ రాజారాం, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### ఉప్పల్ స్టేడియంలో మార్చి 1నుంచి మూడు రోజుల పాటు టీ20 మ్యాచ్ లు రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపిఎస్

**హైదరాబాద్, క్విక్ టుడే :** ఫిబ్రవరి 17వ తేదీన ప్రారంభమైన 10వ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 క్రికెట్ పోటీలలో భాగంగా మార్చి 1నుంచి 3వ తేదీల మధ్య ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ తరుణ్ జోషి ఐపీఎస్ మాట్లాడుతూ.. ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణ ఎంతో ప్రతిష్టాత్మకమైందని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావడం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే



అవకాశం ఉంటుంది. కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ప్రతి ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, ఎస్బి ఏసిపి శ్రీధర్ రెడ్డి, మల్కాజిగిరి ఏసిపి పురుషోత్తం రెడ్డి, కుషాయిగూడ ఎసిపి నరేష్ రెడ్డి, ఏసీపీ నరేందర్ గౌడ్, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి, బృంద సభ్యులు తదితర అధికారులు పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి

88864 60073
81259 72476

## పట్టణంలో ఆగిన రోడ్డు విస్తరణ పనులు

# వెంటనే చేపట్టాలి

**నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**విలీన, శివారు ప్రాంతాల్లో హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ రద్దు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (క్విక్ టుడే) :** పట్టణంలో పెదగడియారం నుండి పెద్దబండ వరకు, డీఈఓ ఆఫీసు నుండి కలెక్టరేట్ వరకు ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,సిపిఎం పట్టణ కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నికల సందర్భంగా ఆగిన రోడ్డు విస్తరణ పనులు తిరిగి చేపట్టకపోవడంతో రోడ్లపై కంకర, గుంటలు, దుమ్ము ధూళి డ్రైనేజీ నీటితో అస్తవ్యస్తంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఆగిన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపాలిటీ వారు నిర్వాసితులకు టి డి ఆర్ ద్వారా నూతన భవన నిర్మాణ అనుమతులు ఎలాంటి ఫీజు లేకుండా ఇస్తామని చేసిన వాగ్దానం ఎక్కడా అమలు జరగలేదని అన్నారు. వెంటనే నిర్వాసితులకు టిడిఆర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్రూమ్ ఇండ్ల దగ్గర అసంపూర్తిగా ఉన్న రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీరు తదితర మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్వాధీనపరచాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్గొండ పట్టణ విలీన, శివారు ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా నిర్మాణమైన కాలనీలలో , గ్రామకంఠం భూములలో నిర్మించుకున్న ఇండ్లకు మునిసిపాలిటీ వారు ఇంటి యజమాని పేరు లేకుండా హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని ఇస్తున్న ఇంటి పన్ను డిమాండ్ నోటీసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2023-24 సంవత్సరానికి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలని గతంలో సిపిఎం పార్టీ తరపున చైర్మన్ , కమిషనర్ లకు విజ్ఞప్తి చేశామని అన్నారు. దానిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి ,అద్దంకి నరసింహ లు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 (క్విక్ టుడే) :** గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో ఆల్ టైమ్ అత్యధిక రికార్డ్ స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్లుగా అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, జలకళ తో నిండు కుండల్లా కనిపించాయన్నారు. దీంతో పంటలు సంవృద్ధిగా పండినట్లు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దురదృష్టవశాత్తు వర్షాలు లేకపోవడంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీరులేకపోవడంతో ఆయకట్టు కింద క్రాఫ్ హాలిడేలు ప్రకటించారని అన్నారు. ప్రస్తుతానికి అన్నదాతలు బోర్లు, బావుల కింద వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భ జలలు అడుగంటి బావులు ఎండిపోయాయని, పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది. కావున తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 నుండి 20 టీఎంసిల నీటిని తీసుకువచ్చి, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరారు. కనీసం ఒక్క తడికైనా నీటిని అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్చి తర్వాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎవరికీ పార్టీ టికెట్ ఇచ్చిన వారికి సహకరిస్తామన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, సమన్వయంతో పని చేస్తే ఫలితాలు వస్తాయన్నారు. తన కుమారుడు నల్లగొండ లేదా భువనగిరి నుంచి ఎక్కడి నుంచి టికెట్ ఇచ్చినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## కోటి మందిని

# ప్రత్యక్షంగా కలుస్తాం

**కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేస్తాం**

**పార్లమెంట్ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలవడమే బీజేపీ లక్ష్యం**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి**



**నల్లగొండ జిల్లాప్రతినిధి. ఫిబ్రవరి 27.(క్విక్ టుడే) :** దేశ వ్యాప్తంగా కోటిమందిని ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వం సాధించిన విజయాలు తెలియజేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి అన్నారు. దేశం లో 400 సీట్ల సాధనే లక్ష్యంగా బీజేపీ విజయ సంకల్ప యాత్ర చేపట్టిందని ఆయన తెలిపారు. నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా విజయ సంకల్ప యాత్ర పేరుతో నిర్వహించే ఈ యాత్ర నల్లగొండ లోక్ సభ పరిధిలో ఈ నెల 27న నల్లగొండ జిల్లా డిండి లో ప్రవేశిస్తుందాని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో 3రోజుల పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో తిరుగుతూ మార్చి1న నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో సభ నిర్వహిస్తామన్నారు. ఈ యాత్రలో కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ యాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి కేంద్రంలో 3వ సారి బీజేపీ అధికారం చేపట్టడం తమ లక్ష్యమని అన్నారు.. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు.. సీఎం రేవంత్ రెడీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, అభివృద్ధి విషయంలో చేస్తున్న ఆరోపణలకు బహిరంగ చర్చ కు రావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ విజయసంకల్పయాత్ర ప్రముఖ్ పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి చారి, జిల్లా కార్యదర్శులు పోతేపాక లింగస్వామి, మండల వెంకన్న, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొండ భవాని ప్రసాద్, మీడియా ఇంచార్జ్ పెరిక ముని కుమార్, పిన్నింటి నరేందర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఫకీర్ మోహన్ రెడ్డి, శాంతి స్వరూప్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని

# పీర్జాదిగూడ మేయర్‌కు వినతి




**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కాకతీయ నగర్, ధరణి కాలానీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ అధ్యక్షులు భాగ్య లక్ష్మి, ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్దంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల ఆనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, కాకతీయ నగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు నాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

### తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది; ఫ్లయింగ్ స్కాడ్-75 మంది; సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు.

### 1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు

ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టోద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు.

### ఓటుకు ఆధార్ తప్పనిసరి కాదు

చెల్లుబాటు అయ్యే వ్యక్తిగత గుర్తింపు కార్డులతో ఓటు వేసేందుకు అనిమతిస్తామని హామీ ఇచ్చింది. పశ్చిమ బెంగాల్ ప్రజలు వేల సంఖ్యలో ఆధార్ కార్డులను డియాక్టివేట్ చేస్తున్నారని తృణమూల్ ఎంపీలు ప్రధాన ఎన్నికల కమీషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ కు ఫిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో తృణమూల్ నేతలు మాట్లాడుతూ ఆర్థికంగా సున్నితమైన ప్రాంతాలపై నిఘా కోసం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని , దీనిపై ఈసీ నిర్ణయం తీసుకుందని, తమ రాష్ట్రంలో ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి అని తృణమూల్ నేతలు విలేకరులకు తెలిపారు.2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించాయని ఈ సారి అలాంటివి జరగకుండా చట్టానికి అనుగుణంగా పనిచేసేలా ఆదేశాలు ఇవ్వాలని పార్టీ తరుపున వారు సీఈసీని కోరినట్లు తెలిపారు.

### ఫిర్యాదులు పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** హైదరాబాద్ లోని డాక్టర్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే విజ్ఞాపనలను త్వరిత గతిన పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఒక కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ప్రజావాణి కార్యక్రమ నిర్వ హణ, ఈ కార్యక్రమంలో వచ్చే విజ్ఞాపనలపై సచివాలయంలోసమీక్షా సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, కార్మిక, ఉపాధి కల్ప నా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ప్రజావాణి నోడల్ అధికారి దివ్య తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ, హైదరాబాద్ ప్రజా భవన్ లో ప్రతీ వారం రెండు రోజుల పాటు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజానీకానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత .

### ప్రభుత్వమంటే రియల్ వ్యాపారం కాదు

వడ్డీ ఎలా కడుతారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యమైన, భావ దారిద్ర్యమైన ఆరోపణ ఇంకోటి ఉండదని మండిపడ్డారు. అసలు మిషన్ భగీరథ పథకం ఎందుకు తేవాల్సి వచ్చింది? దాని లక్ష్యం ఏమిటి? అనే విషయాలపై కనీస అవగాహన కూడా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాకముందు తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి సౌకర్యం కలిగిన జనావాసాల సంఖ్య కేవలం 5,672 అయితే, 2023 పూర్తయ్యే నాటికి 23,930 ఆవాస ప్రాంతాలకు మంచినీళ్లు అందుతున్నాయి.

## ఇంటర్ పరీక్షలు రాయబోతున్న

# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..




**మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్**

**మేడిపల్లి, క్విక్ టుడే :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 మార్చి 19 వరకు జరగనున్న నేపథ్యంలో పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు అల్ ద బెస్ట్ చెబుతున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నీ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ట్రాన్స్ పోర్ట్, తాగునీరు, వైద్య సిబ్బందిని ప్రతి సెంటర్ దగ్గర ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజు కట్టలేని పేద విద్యార్థులకు హాజరు శాతం లేదని, బకాయిల పేరుతో డబ్బుల కోసం ఇబ్బందులు పెట్టి వసూలు చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. సదరు విద్యార్థులు ఫీజు బకాయిలు చెల్లించకున్నా కూడా వారి హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకోనే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆన్ లైన్ లో హాల్ టికెట్స్ విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు, వీటిపై ప్రిన్సిపాల్ సంతకం కూడా ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఇతరత్రా వివరాలు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, సెక్రటరీ వారు విడుదల చేసిన ఆర్డర్ కాపీని చూసి ఇంటర్మీడియెట్ అధికారులను సంప్రదించాలన్నారు. హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని ఇంటర్మీడియట్ విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని కోరారు. అవసరమైతే బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ లీగల్ సెల్ 9866391076 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

(మొదటి పేజీ తరువాయి)

## మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం

తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జిరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర పక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

## ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా భారత్

### ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
### అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు శంకుస్థాపన

**తిరువనంతపురం:** ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో అంతరిక్ష మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఆయన కేరళతో పాటు తమిళనాడులో పర్యటించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేరళలోని కొచ్చిలో రూ. 4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వద్ద 310-మీటర్ల పొడవు గల న్యూ డ్రై డాక్ ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, పుతువైపీన్‌లోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోజు, భారతదేశం ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా మారుతున్నప్పుడు, దేశ సముద్ర బలాన్ని పెంచడంపై దృష్టి పెడుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టులు దేశంలోని దక్షిణ ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడానికి సహాయపడతాయని ఆయన అన్నారు. దీంతో తిరువనంతపురం పోలీసులు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయి. అంతర్జాతీయ టెర్మినల్‌కు వెళ్లే వారు వెంపాలవట్టం, చక్కా ఫ్లై ఓవర్, ఈంచక్కల్ వద్ద ఉన్న అనంతపురి హాస్పిటల్ సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్లాలని తెలిపారు.


## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

### దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టబడు వచ్చాయి
### ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
### బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి 27:** తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో నిర్మలా సీతారామన్, జైశంకర్ పోటీ..!



**న్యూఢిల్లీ :** త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్ పోటీ చేయబోతున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. అయితే వీరిద్దరూ ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. వీరు కర్ణాటక నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. లేదంటే మరో రాష్ట్రం నుంచి తప్పక పోటీలో ఉంటారని పేర్కొన్నారు.
బెంగళూరు నుంచి పోటీ చేసే అవకాశం ఉందా..? అని ఓ జర్నలిస్టు ప్రశ్నించగా, జాబితా ఫైనల్ కానప్పుడు తాను ఎలా చెప్పగలను అని సమాధానం ఇచ్చారు. నిర్మలా సీతారామన్ కర్ణాటక నుంచి, ఎస్ జైశంకర్ గుజరాత్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## వృద్ధ జంట ఉత్సాహానికి నెటిజన్లు ఫిదా



**న్యూఢిల్లీ :** ప్రముఖ సోషల్ మీడియా ఛాలెంజ్ టేక్ ఏ లుక్ ఎట్ మై గర్ల్‌ఫ్రెండ్‌లో పాల్గొన్న వృద్ధ జంట సోషల్ మీడియాలో విశేష ప్రాచుర్యం పొందింది. వీరు వయసు కేవలం ఓ అంకె మాత్రమేనని నిరూపించారని నెటిజన్లు ప్రశంసలు గుప్పించారు. ఈ వీడియోలో భర్త ఫోన్‌లో తన భార్య ఫొటోను చూపుతూ సంతోషంలో మునిగితేలుతున్న ఎక్స్‌ప్రెషన్‌తో కనిపిస్తారు.ఆపై వెనుక ఆయన భార్య ఉండటం చూడొచ్చు. ఇక సంగీతానికి అనుగుణంగా వారిద్దరూ డ్యాన్స్ చేయడం యూజర్లను తెగ ఆకట్టుకుంది. ఈ వీడియోకు పెద్దసంఖ్యలో పాజిటివ్ కామెంట్స్ వచ్చాయి. వృద్ధ దంపతుల ఉత్సాహం, సానుకూల దృక్పథం ప్రశంసనీయమని నెటిజన్లు మెచ్చుకున్నారు.జీవితం పట్ల వారికున్న ఆలోచనా ధోరణి అభినందనీయమని, ప్రేమ, సంతోషం అనుభవించేందుకు వయసు అడ్డంకి కాదని నిరూపించారని పలువురు నెటిజన్లు కామెంట్స్ సెక్షన్‌లో రాసుకొచ్చారు. అచమాస్ అనే డిజిటల్ క్రియేటర్ మై గర్ల్‌ఫ్రెండ్ అనే క్యాప్షన్, హార్ట్ ఎమోజీతో ఈ వీడియోను ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. ఈ వీడియోను ఇప్పటివరకూ ఏకంగా 60 లక్షల మందికి పైగా వీక్షించగా, 8,00000 లైక్‌లు లభించాయి.

## మాదాపూర్‌లో ఘోరం..
## వేగంగా వెళ్తున్న కారులో మంటలు



**హైదరాబాద్ :** నగర పరిధిలోని మాదాపూర్ కేపీహెచ్‌బీ కాలనీల మధ్య ఘోరం జరిగింది. ఈ మార్గంలో వేగంగా వెళ్తున్న కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరే గాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కారు ను ఆపాడు. అందులో ఉన్న ప్రయా ణికులను కిందకు దించేశాడు. ఇంజిన్‌లో నుంచి మం టలు చెలరేగినట్లు డ్రైవర్ తెలిపాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఇంజిన్‌లో మంటలు చెలరేగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో మంటలు చెలరేగడంతో మాదాపూర్ కేపీహెచ్‌బీ మధ్య భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు కారును రోడ్డు పక్కకు నెట్టేసి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మార్చి నెలలో తిరుమలలో జరిగే విశేష ఉత్సవాలు ఇవే..!



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మార్చి నెలలో జరిగే విశేష ఉత్సవాలను టీటీడీ అధికారులు వెల్లడించారు. మార్చి 3వ తేదీన పల్స్ పోలియో, 6వ తేదీ, 20వ తేదీన సర్వ ఏకాదశి, 8న మహా శివరాత్రి, మార్చి 20 నుంచి 24 వ తేదీ వరకు వార్షిక తెప్పోత్సవం, 25న తుంబూరు తీర్థ ముక్కోటి, లక్ష్మి జయంతి ఉత్సవాలను నిర్వహి స్తున్నట్లు వివరించారు.మార్చి 1 నుంచి టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడలుటీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు మార్చి 1వ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. తిరుపతిలోని పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తున్నామని, టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు నిర్వహించనున్నామని తెలిపారు. టీటీడీ సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో స్నేహలత క్రీడల నిర్వహణను పర్యవేక్షిస్తారని వివరించారు.

## భారత్ మార్కెట్లో టెక్నో బడ్జెట్ ఫ్రెండ్లీ స్పార్క్ 20 సీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో భారత్ మార్కెట్లో తన టెక్నో స్పార్క్ 20సీ ఫోన్‌ను మంగళవారం ఆవిష్కరించింది. గతేడాది నవంబర్ నెలలోనే సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో విడుదల చేసింది. వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్, డైనమిక్ పోర్ట్ ఫీచర్ కలిగి ఉంటుంది. సింగిల్ ర్యామ్ విత్ స్టోరేజీ వేరియంట్, నాలుగు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది ఫోన్.అల్పెన్ గ్లో గోల్డ్, గ్రావిటీ బ్లాక్, మిస్టరీ వైట్, మ్యాజిక్ స్కిన్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో టెక్నో స్పార్క్ 20సీ ఫోన్ అందుబాటులో ఉంటది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.8,999 పలుకుతుంది. లాంచింగ్ ఆఫర్ కింద రూ.100 ధర తగ్గించారు. అంటే రూ.7, 999 లకే ఈ ఫోన్ సొంతం చేసుకోవచ్చు. మార్చి ఐదో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి అమెజాన్ ద్వారా కొనుగోలు చేయొచ్చు. ఈ ఫోన్ కొనుగోలు చేసిన వారికి రూ.5,604 విలువైన ఓటీటీ ప్లే వార్షిక్ సబ్ స్క్రిప్షన్ లభిస్తుంది.టెక్నో స్పార్క్ 20సీ ఫోన్ 6.6 అంగుళాల హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్సీడీ స్క్రీన్ విత్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. ఫ్రంట్ కెమెరా కోసం సెంటర్డ్ హోల్ పంచ్ స్లాట్ ఉంటుంది. ఆపిల్ డైనమిక్ ఐలాండ్ మాదిరిగానే డైనమిక్ పోర్ట్ ఫీచర్ ఉంటుంది. డార్విన్ ఇంజిన్‌తో వస్తున్న టెక్నో స్పార్క్ 20సీ ఫోన్ యూజర్ల గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మెరుగు పడుతుంది. మీడియాటెక్ హెలియో జీ36 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తున్నది. 8 జీబీ ర్యామ్ తో వస్తున్న ఈ ఫోన్‌లో మరో 8 జీబీ ర్యామ్ వర్చువల్‌గా పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో 128 జీబీ స్టోరేజీని ఒక టిగా బైట్ వరకూ పొడిగించుకోవచ్చు. ఆండ్రాయిడ్ 13 బేస్డ్ హెచ్ఐఓఎస్ 13 వర్షన్‌పై పని చేస్తుంది.టెక్నో స్పార్క్ 20సీ ఫోన్ డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ తో వస్తున్నది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్‌తోపాటు అన్ స్పెసిఫైడ్ ఏఐ బ్యాక్డ్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 1080పీ టైం ల్యాప్స్ వీడియోలను రికార్డు చేసుకోవచ్చు. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటుంది. 18 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో టెక్నో స్పార్క్ 20సీ ఫోన్ 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. 50 నిమిషాల్లో 50 శాతం చార్జింగ్ కావచ్చు. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్ సపోర్ట్ ఉంటుంది.




## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. మీ కాలేయానికి ప్రమాదం పొంచి ఉన్నట్లే

**హైదరాబాద్ :** కాలేయం.. శరీరంలో అతి కీలకమైన అవయవం. ఇది అతిపెద్ద గ్రంథి. ఒక్క కాలేయమే దాదాపు అయిదొందల విధులు నిర్వర్తిస్తుంది. చర్మం తరువాత ఒక్క కాలేయానికే పునరుత్పత్తి సామర్థ్యంఉంది. దాదాపు డెబ్బయి అయిదు శాతం దెబ్బతిన్నా కూడా.. తక్కిన పావు భాగంతోనే కాలేయం తన విధులను నిర్వహించగలదు. అంతేకాదు, ఆరోగ్యకరమైన జీవనశైలితో శిథిలమైన భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగల అసాధారణ శక్తి కాలేయానికి ఉంది. మనిషి మరణించే వరకూ ఆ పునరుత్పాదక శక్తి కొనసాగుతుంది. అంటే కాలేయం తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి.. ఆ లోపాల్ని సరిదిద్దుకోవడానికి మనిషికి అవకాశం ఇస్తుందన్నమాట. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారుతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది.మద్యపాన వ్యసనం, హెపటైటిస్-బి, సి వైరస్ ఇన్ఫెక్షన్ల వల్ల ఎక్కువ మందికి కాలేయ వ్యాధులు దాపురిస్తున్నాయి. ఆ రుగ్మతకు సంకేతంగా మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. దాన్ని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోవాలి. లేదంటే, అది కాస్త ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్- ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు మరీ ప్రమాదకరం. హఠాత్తుగా మరణం ముంచుకొస్తుంది. కలుషితమైన నీళ్లు, ఆహారం నుంచి హెపటైటిస్-ఎ, ఇ వైరస్‌లు శరీరంలో ప్రవేశిస్తాయి. దీర్ఘకాలంపాటు మితిమీరిన మద్యపానం అలవాటు.. కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. దీంతో, లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది.ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోహెపటైటిస్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి, సి దశ ప్రారంభంలో కాలేయ కణాలు చాలావరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. ఇక పిల్లల్లో కనిపించే కాలేయ వ్యాధులు చాలావరకు పుట్టుకతో వస్తున్నవే. శరీరధర్మాలకు సంబంధించినవే. విల్సన్ డిసీజ్, బైల్ డక్ట్స్ లేకపోవటం, కురుపులు వంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ సమస్యలు ఉన్న పిల్లల కాలేయం భవిష్యత్తులో పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది.తొలిదశలోనేజికాలేయం దెబ్బతినటం ఓ ప్రమాద సంకేతం. ముందుగానే గుర్తించగలిగితే క్యాన్సర్ సహా వివిధ కాలేయ వ్యాధులను ఔషధాలతో నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం పరిస్థితి చేజారిపోతుంది. కాలేయ వ్యాధులు సోకినా కూడా.. ఆ లక్షణాలు బయటపడటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం పడుతుంది. ఈ సుదీర్ఘ కాలంలో కాలేయ కణాలు క్రమంగా మృతిచెందుతూ వస్తాయి. దీంతో 'లివర్ స్కార్' ఏర్పడుతుంటుంది. ఇది కాలేయాన్ని పూర్తిగా కప్పేసేటప్పటికి రోగలక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోయి ఉంటుంది. ఈ పరిస్థితికి చేరేలోగా కాలేయానికి కష్టాలు మొదలైపోతాయి. ఆ సంకేతాలూ కనిపిస్తాయి.



## ప్రజలు బీఆర్ఎస్‌ను వద్దనుకోలేదు.. బలమైన ప్రతిపక్షంగా దీవించారు : దేశపతి

**రాజన్న సిరిసిల్ల :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కూడా పటిష్టంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను అంచనా వేసుకొని ముందుకు వెళ్దామని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజకవర్గస్థాయి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.అనంతరం దేశపతి మాట్లాడుతూ..ప్రజలు బీఆర్ఎస్‌ను వద్దనుకోలేదు. 39 సీట్లతో చరిత్రలో ఇంత పెద్ద బలమైన ప్రతిపక్షం ఎప్పుడు కూడా లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని సజీవంగా ఉంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో..మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర సింహారావు మాట్లాడుతూ.. బండి సంజయ్ గెలుపొంది వేములవాడ నియోజకవర్గానికి ఏమీ ఒరగబెట్టేది లేదన్నారు.



ప్రతి కార్యకర్త వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి వినోద్ కుమార్‌ను గెలిపించుకుందామన్నారు. నియోజ కవం ంలో ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అందు బాట ంలో ఉండి అండగా నిలుస్తానని హామీనిచ్చారు.ప్రారంభించగలుగుతారు.ముందస్తు పరీక్షలుమద్యపాన వ్యసనపరులు, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధిగ్రస్తులు లివర్ స్కార్ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా.. ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియెంట్ ఎలాస్టోగ్రఫీ) ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించవచ్చు. ఇక వివిధ వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి ఆ తీవ్రతను మూడు దశలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి.. 'చైల్డ్ పగ్ స్టేజెస్'గా వర్గీకరించారు. 'ఎ' చైల్డ్ దశలోనే డాక్టర్‌ను సంప్రదిస్తే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్సచేసి పూర్తి సాధారణ పరిస్థితికి తీసుకురావచ్చు. మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్ ) దశల్లో కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవటానికి అవకాశం ఉంటుంది. పరిస్థితి పూర్తిగా విషమించిన దశతో పోలిస్తే మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు పది శాతాన్ని మించదు. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజికి మారేదశలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు.

# బ్యాంకు మేనేజర్ ఫ్రాడ్.. రూ.15. కోట్లకు టోకరా..

# అసలేం జరిగిందంటే..!

**హైదరాబాద్ :** భారత సంతతి అమెరికన్ మహిళ.. ఐసీఐసీఐ బ్యాంకులో మదుపు చేసిన రూ.13.5 కోట్ల సొమ్ము ను సంబంధిత బ్యాంక్ మేనేజర్ స్వాహా చేశాడు. వాటిని మోసపూరిత కార్యక్రమాల్లో ఖర్చు చేశాడని శ్వేతా శర్మ బీబీసీకి చెప్పారు. అమెరికాలోని తన బ్యాంకు ఖాతా నుంచి ఐసీఐసీఐ బ్యాంకుకు రూ.13.5 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశానని, వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్లో పెట్టుబడి పెట్టాలని భావిం చినట్లు బీబీసీకి శ్వేత శర్మ తెలిపారు. తన భర్తతో కలిసి భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత ఫ్రెండ్ ద్వారా సదరు బ్యాంకు మేనేజర్‌ను కలుసకున్నట్లు చెప్పారు.అమెరికాతో పోలిస్తే భారత్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల 5.5-6 శాతం వడ్డీ లభిస్తుందని బ్యాంకు మేనేజర్ నమ్మ బలికాడని శ్వేతా శర్మ చెప్పారు. కానీ, నాకు అతడు 'ఫేక్ స్టేట్‌మెంట్లు, నా బ్యాంకు ఖాతా పేరిట ఫేక్ ఈ-మెయల్ ఐడీ నకిలీవి క్రియేట్ చేశాడని, బ్యాంకు నోటిపికేషన్లు ఏమీ రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేండ్ల కాలం (2019 సెప్టెంబర్-2023 డిసెంబర్) మధ్య తమ జీవిత`మంతా పొదుపు చేసిన రూ.13.5 కోట్లు పొదుపు చేస్తే మెచ్యూరిటీ తేదీ నాటికి రూ.16 కోట్లు అవు తుందని అంచనా వేసినట్లు తెలిపారు.కానీ గత నెలలో మెరుగైన రిటర్న్ కోసం పెట్టిన పెట్టు బడుల్లో ఆ మనీ తుడిచి పెట్టుకుపోయిందని అదే బ్యాంకుశాఖ మరో అధికారి చెప్పారని శ్వేతా శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సదరు బ్యాంకు అధికారిని సస్పెండ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఐసీఐసీఐ అధికార ప్రతినిధి చెప్పారు. ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) అధికారులకు ఫిర్యాదు చేశామని, ఢిల్లీ పోలీసు ఆర్థిక నేరాల విభాగం అధికారుల





నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని బ్యాంకు అధికారి ప్రతినిధి చెప్పారు.

# అనంత్ అంబానీ రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్..

## అతిథులకు 2,500 రకాల వంటకాలు..

**మధ్యప్రదేశ్ :** సెలబ్రిటీల వివాహాలంటేనే ప్రత్యేకత ఉంటుంది. అంతేకాదు.. ప్రీ వెడ్డింగ్ నుంచి మొదలుకుంటే.. పెళ్లి తంతు ముగిసేదాకా ప్రతిదీ ఆసక్తికరంగానే ఉంటుంది. అపక కుబేరుడు అంబానీ ఇంట జరిగే పెళ్లి వేడుక అంటే ఇంకెంతో స్పెషల్‌గా ఉంటుంది. అందులో అనుమానమే అక్కర్లేదు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నీతా అంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధిక జులై నెలలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. ఈ క్రమంలో మూడు రోజుల పాటు ప్రీ వెడ్డింగ్ నిర్వహించనున్నారు. ఈ ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించి రోజుకో ప్రత్యేకత బయటికొస్తోంది.గుజరాత్‌లోని జామ్ నగర్‌లో మార్చి 1 నుంచి మూడు రోజుల పాటు అనంత్ రాధిక ప్రీ వెడ్డింగ్ వేడుకలను నిర్వహించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు రం గాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రముఖులు ఈ వేడుకలకు హాజరు కానున్నారు. అయితే ఈ వేడుకల్లో అతిథులకు ఏకంగా 2,500 వంటకాలను వడ్డించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక`సారి వడ్డించిన వంటకాన్ని మరోసారి వడ్డించకుండా విందు ఇవ్వనున్నట్లు సమాచారం. దీని కోసం ప్రత్యేక మెనూ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.2,500 వంటకాల తయారీ కోసం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి 21 మంది చెఫ్‌లను పిలిపించినట్లు వార్తలు షికారు చేస్తున్నాయి. అతిథులకు భారతీయ వంటకాలతో పాటు జపనీస్, మెక్సికన్, థాయ్, పార్సీ ఇలా పలు సంప్రదాయ వంటలను రుచి చూపించున్నట్లు తెలుస్తోంది. బ్రేక్ ఫాస్ట్‌లో 75 వెరైటీలు, లంచ్‌లో 225, డిన్నర్‌లో 275 రకాల వంటలను వడ్డించనున్నారు. అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు 85 వంటకాల్లో అతిథులు ఏది కోరుకుంటే అది అందించాలని



ప్లాన్ చేసినట్లు సమాచారం. అనంత్ అంబానీ రాధిక మర్చంట్ జనవరి 19, 2023న ముంబైలో గోల్ ధన వేడుకలో నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే.

# మరో టాటా ఐపీవో!..

## 16000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం

**న్యూఢిల్లీ :** తమ ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) విభాగాన్ని సైతం దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశ పెట్టాలని టాటా గ్రూప్ యోచి స్తున్నది. టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టీపీ ఈఎం)ను వచ్చే 12-18 నెలల్లో పబ్లిక్ ఇష్యూకు తీసుకు రావాలని భావిస్తున్నట్లు సమాచారం. 1-2 బిలియన్ డాలర్ల (గరిష్ఠంగా రూ.16,300 కోట్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) రావచ్చని చెప్తున్నారు. అయితే దేశంలో ఈవీల మార్కెట్‌నుబట్టి, కంపెనీ ఈవీలకున్న గిరాకీ ఆధారంగా దీనిపై స్పష్టత వచ్చే వీలుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ ఐపీవో సొమ్మును సంస్థ విస్తరణకు పెట్టుబడిగా వినియోగించనున్నారు. ఇక ఇప్పటికే టాటా గ్రూప్‌నకు చెందిన అనేక కంపెనీలు భారతీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడ్ అవుతున్న విషయం తెలిసిందే. టీసీఎస్, టాటా మోటర్స్, టాటా పవర్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, టైటాన్ ఇలా ఎన్నో ఉన్నాయి.డిమాండ్ ఎక్కువే..టాటా మోటర్స్ అనుబంధ విభాగమే టీపీఈఎం. ప్రస్తుతం ఇది దేశంలోనే అతిపెద్ద విద్యుత్తు ఆధారిత వాహన తయారీ సంస్థగా ఉన్నది. మార్కెట్ లీడర్‌గానూ వెలు గొం దుతున్నది. 80 శాతం వాటాను కలిగి ఉన్నట్టు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి. నెక్సాన్, టియాగో, పంచ్, టిగోర్ మాడ ళ్లను మార్కెట్‌లో విక్రయిస్తున్నది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి వాహన రకాన్నిబట్టి రూ.8 లక్షల నుంచి రూ.15.5 లక్షల మధ్య




ఉన్నది. ప్రస్తుతం మెజారిటీ వాహనదారులు ఈవీలపైనే ఆసక్తి కనబరుస్తున్నారు. ఇందుకు కారణం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, కాలుష్యమే. ఇక ప్రభుత్వాలు సైతం ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహిస్తున్నాయి. పన్నులపై రాయితీలను అందిస్తుండటంతో ఎక్కువమంది వీటి కొనుగోలుకు ముందుకొస్తున్నారు. తెలంగాణలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కూడా ఈవీల వినియోగానికి తమ వంతుగా మద్దతునిచ్చిన సంగతి విదితమే.10 మాడళ్లు..దేశీయ విద్యుత్తు వాహన మార్కెట్‌లో తమకున్న అగ్రస్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న టాటా మోటర్స్.. వచ్చే 3-4 ఏండ్లలో సంస్థ పోర్ట్‌ఫోలియోలో 10 ఎలక్ట్రిక్ కార్లుండాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే మరిన్ని మాడళ్ల ఆవిష్కరణకు సిద్ధమవుతున్నది. అలాగే మార్కెట్‌లో ప్రత్యర్థి సంస్థల నుంచి వస్తున్న పోటీని తట్టుకోవడానికి వాహన ధరల్నీ తగ్గిస్తూ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నది. ఇటీవలే కోమెట్ మాడల్ ధరను ఎంజీ సంస్థ తగ్గించడంతో.. టాటా కూడా తమ నెకాన్, టియాగో ఈవీల ధరల్ని దించేసింది. ఏకంగా రూ.1.2 లక్షల వరకు రేట్లను తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. నెక్సాన్ ఈవీ ప్రారంభ ధర ప్రస్తుతం రూ.14.49 లక్షల నుంచి ఉన్నది. టియాగో ఈవీ ధర కూడా రూ.7.9 లక్షల నుంచి మొదలవుతున్నది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు, టియాగోపై రూ.70,000ల వరకు తగ్గింపును సంస్థ ఇచ్చింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇప్పటిదాకా 53వేలకుపైగా ఎలక్ట్రిక్ కార్లను టీపీఈఎంఎల్ ద్వారా టాటా మోటర్స్ అమ్మింది.వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25) లక్ష కార్ల అమ్మకాలను సాధించాలని చూస్తున్నది.గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది జనవరిలో 69 శాతం పెరిగిన ఈవీ అమ్మకాలు. ఎగుమతులతో కలుపుకొని 6,979 యూనిట్లుగా నమోదు. టీపీఈఎం విలువ రూ.83,000 కోట్లు (9.5-10 బిలియన్ డాలర్లు)గా ఉంటుందని అంచనా.నిరుడు జనవరిలో అమెరికా ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం టీపీజీ నుంచి దాదాపు రూ.8,000 కోట్ల ఫండింగ్‌ను టీపీఈఎం అందుకున్నది. 2026కల్లా రూ.16,000 కోట్ల ఫండింగ్‌ను సమకూర్చుకోవాలన్న లక్ష్యంలో భాగమే ఇది.

# పీవీలకు పెరుగుతున్న డిమాండ్

**ముంబై :** వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లో ప్యాసింజర్ వాహన విక్రయాలు 5-7 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ తెలిపింది. ఎస్‌యూవీలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని సోమవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. కొనుగోలుదారుల అభిరుచులు ఏడాదిగా మారుతూ వస్తున్నాయని, ముఖ్యంగా విలాసవంతమైన కార్లకు మొగ్గుచూపుతున్నారని, భద్రత కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపింది.దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న కార్ల విక్రయాల్లో 2018-19లో 28 శాతంగా ఉన్న ఎస్‌యూవీల వాటా రెండింతలు



పెరిగి 60 శాతానికి పెరిగిందని వెల్లడించింది. మార్కెట్లోకి నూతన మాడళ్లు అందుబాటులోకి రావడం, ధరలు ఆశించిన స్థాయిలో ఉండటం, ఎలక్ట్రిక్ వాహనాలు కూడా మార్కెట్లోకి విడుదలకావడం కూడా ఇందుకు కారణమని తెలిపింది.నివేదిక ముఖ్యాంశాలుప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో కార్లకు డిమాండ్ పడిపోవడం, ఎంట్రీలెవల్ కార్లు లేకపోవడంతో వృద్ధి తగ్గుతుందని అంచనావేస్తున్నది.కమోడిటీ ధరలు భగ్గుమనడంతో వాహనాల ధరలు గత నాలుగేండ్లుగా పెరుగుతూ వచ్చాయి. భద్రత, కాలుష్య ఉద్గార నియమ నిబంధనలు కఠిన తరంతోనూ రేట్లు పెరిగాయి.2018-19లో 17 శాతంగా ఉన్న ప్యా సింజర్ వాహనాల ఎగుమతి ఈ ఏడాది 14 శాతానికి కానున్నది.

# నష్టాల్లోనే మొదలై..

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు..



**న్యూఢిల్లీ:** దేశీయ బెంచ్ సూచీలు మంగళవారం నష్టాల్లో మొదలయ్యాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతి కూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం పడింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ నష్టా ల్లో ప్రారంభమైంది. 72,723.53 పాయి ంట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. స్టాక్ ఆ తర్వాత కో లుకున్నది. ప్రస్తుతం 35 పాయింట్ల లాభంతో 72,825.13 పాయింట్ల వద్ద ట్రేడ వుతున్నది. ఇవాళ ఇప్పటి వరకు 72,660.13 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 72,839.67 పాయింట్ల గరిష్ఠానికి చేరుకున్నది. నిఫ్టీ సైతం నష్టాల్లోనే మొదలైంది. 20.15 పాయింట్ల లాభంతో 22,124.75 పాయింట్ల వద్ద కొనసాగుతున్నది. టీసీఎస్, గ్రాసిమ్, ఐచర్ మోటార్స్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లాభాల్లో కొనసాగుతుండగా.. ఓఎన్‌జీసీ, యూ పీఎల్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నష్టాల్లో కొనసాగుతున్నాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.

## హిమాచల్‌లో సుఖు సర్కారు కుప్పకూలిపోవచ్చు

# : మాజీ సీఎం



**హిమాచల్‌ప్రదేశ్:** హిమాచల్‌ప్రదేశ్‌లో సుఖ్విందర్‌సింగ్ సుఖు నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు ఏ క్షణమైనా కుప్పకూలిపోవచ్చని ఆ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ అన్నారు. ప్రస్తుతం సు ఖు సర్కారు మైనారిటీలో ఉన్నదని వ్యాఖ్యానించారు. అధికార పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి తీరుపై అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు.అయితే హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో బలపరీక్షకు బీజేపీ డిమాండ్ చేయనుందా అని మీడియా ప్రశ్నించగా.. రేపు సభలో బడ్జెట్ ప్రవేశపెడుతారని, బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటామని, అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కానీ, ప్రభుత్వం మెజారిటీ కోల్పోయినట్లు నాకు అనిపిస్తోందని ఆయన చెప్పారు.ఇవాళ హిమాచల్‌ప్రదేశ్‌లో ఏకైక రాజ్యసభ స్థానానికి ఓటింగ్ జరిగింది. బీజేపీ గెలుపుపై ఆశలు పెట్టుకుంది. అసెంబ్లీలోని మొత్తం 68 మంది సభ్యులకుగాను 67 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనారోగ్య కారణాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్‌సింగ్ బబ్లూ ఓటింగ్‌లో పాల్గొనలేదు.కాగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేత అభిషేక్ మనుసింఘ్వీ, బీజేపీ నుంచి హర్ష్ మహాజన్ పోటీపడ్డారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. బీజేపీకి 25 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. అయినా కాంగ్రెస్ ఓట్లతో తమ అభ్యర్థే గెలుస్తాడని బీజేపీ ఆశ పడుతోంది.

# వర్ధన్నపేటలో వరకట్న

## వేధింపులకు వివాహిత మృతి?

**వరంగల్ :** వరంగల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె శృతి మంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. తమ బిడ్డ మృతికి అత్తింటి వరకట్న వేధింపులే కారణమని శృతి కుటుంబ సభ్యులు ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# 'మల్లన్న' 6వ వారం ఆదాయం

## రూ.37,79,389



**చేర్యాల :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి 6వ ఆదివారం సందర్భంగా రూ.37,79,389 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా శనివారం రూ.4,18,183,ఆదివారం రూ.29,16,201, సోమవారం రూ.4,45,005 ఆదాయం వచ్చిందన్నారు. వారి వెంట ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఆమ్లెట్‌ను తిరగేసేందుకు ఈ మహిళ

## ఏం చేసిందంటే..!

**న్యూఢిల్లీ:** టేస్టీగా, వేగంగా బ్రేక్‌ఫాస్ట్ తీసుకోవాలనుకునే వారు ముందుగా ఆమ్లెట్‌నే ఎంచుకుంటారు. ఎగ్స్‌ను పగులకొట్టి, సాల్ట్ ఆని యన్స్, స్పైసెస్ జోడించి ఆ మిక్స్‌ను ప్యాన్‌పై వేసి రెండు వైపులా వేగనిస్తే టేస్టీ ఆమ్లెట్ రెడీ అవుతుంది.అయితే ఈ సింపుల్ ప్రాసెస్ కూడా కష్టమనుకుందో ఏమో ఓ వైరలవుతోంది.



# 73 వేల దిగువకు సెన్సెక్స్..

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టపోయాయి. ఐటీ, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లు పతనం చెందడంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 73 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన సూచీ చివరకు 352.67 పాయింట్ల నష్టంతో 72,790.13 వద్ద ముగిసింది. 30 షేర్ల సూచీల్లో 26 సూచీలు నష్టపోగా, కేవలం నాలుగు సూచీలు లాభాల్లో ముగిశాయి. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న ఎన్ఎస్ఈ నిఫ్టీ వెనక్కి పడిపోయింది. 90.65 పాయింట్లు కోల్పోయి 22,122.05 వద్ద స్థిరపడింది. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. మధ్యాహ్నం తర్వాత ప్రారంభమైన అంతర్జాతీయ మార్కెట్లు కూడా నిరాశావాదంగా ఉండటం సూచీలను మరింత కుంగదీశాయి.

బ్లూచిప్ సంస్థల్లో భారీ క్రయవిక్రయాలు

గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన దేశీయ బ్లూచిప్ సంస్థల షేర్లు భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ రంగ దిగ్గజ సంస్థల షేట్కర్లైన ఇన్ఫోసిస్, టీసీఎస్‌లతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌ల షేర్లు నష్టపోవడం సూచీల నష్టాలకు



ప్రధాన కారణమని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఏషియన్ పెయింట్స్ 3.9 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. పెయింట్స్ రంగంలోకి ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన గ్రాసిం ఇండస్ట్రీస్ ప్రవేశించడంతో కంపెనీ షేరు కుప్పకూలింది. వీటికి తోడు అమెరికా ద్రవ్యోల్బణం గరిష్ఠ స్థాయిలో పెరుగుతుండటంతో దేశీయ ఐటీ సంస్థలు ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో, టెక్ మహీంద్రా షేర్లు మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. అలాగే టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి షేర్లు కూడా నష్టపోయాయి. కానీ, లార్సెన్ అండ్ టుబ్రో షేరు 2.36 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లెలు లాభపడ్డాయి. అమెరికా, భారత్ జీడీపీ గణాంకాలు విడుదలకానుండటం, యూరోజోన్ ద్రవ్యోల్బనం, అమెరికాలో నిరుద్యోగ గణాంకాలు వంటి కీలక పరిణామాలు చోటుచేసుకుంటుండటంతో మదుపరులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విక్రయాలకు మొగ్గుచూపారని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అన్ని రంగాల్లోనూ..ఇంచుమించు అన్ని రంగాలకు చెందిన షేర్లు పతనాన్ని మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ మెటల్ 1.27 శాతం తగ్గగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.25 శాతం, టెక్ 1.13 శాతం, ఐటీ 1.06 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు నష్టపోయాయి. సోమవారం 4,108 షేర్లు ట్రేడింగ్ జరగగా..2,268 షేర్లు నష్టపోగా, 1,710 షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ 130 షేర్లు యథాతథంగా ఉన్నాయి. దీంతో బీఎస్ఈలో లిట్కస్టెన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.392 లక్షల కోట్లు(4.73 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

# హైదరాబాద్‌లో బ్రిస్టల్ ఇన్నోవేషన్ హబ్

**హైదరాబాద్ :** ప్రపంచంలోని అతిపెద్ద బయోఫార్మాస్యూటికల్ కంపెనీల్లో ఒకటైన బ్రిస్టల్ మైయర్స్ స్కిబ్.. హైదరాబాద్‌లో తమ నూతన ఐటీ, డ్రగ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించింది. దాదాపు రూ.830 కోట్ల (100 మిలియన్ డాలర్లు) పెట్టుబడితో ఈ ఇన్నోవేషన్ హబ్‌ను నెలకొల్పింది. ఇందులో కొత్తగా 1,500 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు సంస్థ ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కంపెనీ సీఈవో క్రిస్టోఫర్ బార్నర్, సీటీవో గ్రెగ్ మేయర్స్ కలిసి ఈ కేంద్రాన్ని ఆవిష్కరించినట్టు సోమవారం బ్రిస్టల్ మైయర్స్ స్కిబ్ తెలియ జేసింది. ఇక్కడ ఔషధాల అభివృద్ధితోపాటు ఐటీ, డిజిటల్ సామర్థ్యాలను విస్తరించనున్నట్టు వివరించింది. హైదరాబాద్‌లో బ్రిస్టల్ మైయర్స్ స్కిబ్ కొత్త ఫెసిలిటీ ప్రారంభం కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దీన్ని రాష్ట్ర ఔషధ, డిజిటల్ రంగాల్లో ఓ మైలురాయిగా అభివర్ణించిన ఆయన ఇందుకుగాను కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. సైన్స్ అండ్ ఇన్నోవేషన్ రంగాల్లో స్థానిక ప్రతిభావంతులకు పనిచేసే అవకాశం లభిస్తుందన్నారు.



తెలంగాణలో ఐటీ, డిజిటల్ రంగాల్లో ప్రతిభావంతులకు కొదవే లేదని చెప్పారు. రాష్ట్రంలో ఈ రంగాల అభివృద్ధికి బ్రిస్టల్ మైయర్స్ సహకారం అందించాలని కోరారు. కంపెనీ సీఈవో క్రిస్టోఫర్ బార్నర్ మాట్లాడుతూ.. ఈ కొత్త ఇన్నోవేషన్ హబ్.. ఔషధాల అభివృద్ధిని వేగవంతం చేయడంతోపాటు డిజిటల్ సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు చెప్పారు. భారత్‌లో తమ కంపెనీ విస్తరణకు, స్థానిక ప్రతిభావంతులతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇక క్యాన్సర్ చికిత్సకు ఔషధాల తయారీతోపాటు సెల్ థెరపీ, హెమటాలజీ, ఇమ్యునాలజీ, కార్డియో వాస్క్యులర్ తదితర వ్యాధుల నయానికి ఆధునిక సాంకేతిక విధానాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పొవిడెన్స్‌లో 3,500 ఉద్యోగాలుఅంతర్జాతీయ హెల్త్‌కేర్ ఇంజినీరింగ్ సేవల సంస్థ ప్రొవిడెన్స్ ఇండియా.. తాజాగా హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. అంతర్జాతీయ ఇన్నోవేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దిన హైదరాబాద్ కార్యాలయంలో ప్రత్యేకంగా కృత్రిమ మేధస్సు, డాటా డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ హెల్త్‌కేర్ సేవలు అందిస్తున్నది. దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంఖ్యను వచ్చే ఏడాది చివరినాటికి 3,500కి పెంచుకోనున్నట్లు ప్రకటించింది. 2020లో దేశీయ మారెటట్లోకి అడుగుపెట్టిన సంస్థలో ప్రస్తుతం 1,400 మంది సిబ్బంది విధిస్తున్నారు.

# బయోఏషియా సదస్సు నేడే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## ఏటా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఔషధ

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఔషధ, జీవశాస్త్రాల వార్షిక సదస్సు 'బయోఏషియా–2024 సమ్మిట్'కు మళ్లీ వేళైంది. మంగళవారం ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రారంభం కానున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరి శ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఈ 21వ సదస్సులో 50 దేశాల నుంచి పరిశ్రమ, ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులు, శాస్త్రవేత్తలు, రెగ్యులేటరీ బాడీ ప్రతినిధులు, విద్యావేత్తలు, పరిశోధకులు, వ్యవస్థాపకులు తదితర 3,000 మందికిపైగా పాల్గొంటున్నారు. ఇందులో వివిధ కంపెనీలకు చెందిన సీఈవోలు, ఇండస్ట్రీ లీడర్లుసహా దాదాపు 70మందిచేత ప్రసంగాలు, బృంద చర్చలు ఉండనున్నాయి. 'డాటా, ఏఐ–రీడిజైనింగ్ పాసిబులిటీస్' అనే థీమ్‌పై ఈసారి సదస్సును నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇక ఈ నెల 28 వరకు సదస్సును నిర్వహించనుండగా, సోమవారమే ప్రతినిధులు జీనోమ్ వ్యాలీని సందర్శించారు. 200లకుపైగా సంస్థలు..సుమారు 200లకుపైగా కంపెనీలు తమ ఉత్పత్తులను ఈ సదస్సులో ప్రదర్శిం చనున్నాయి. బయోటెక్నాలజీ, లైఫ్‌సైన్సెస్ రంగాలకు చెందిన ప్రపంచస్థాయి ప్రముఖులంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ఈ రంగాలకు చెందిన విజ్ఞాన మార్పిడికి ఇది ఎంతగానో దోహదపడుతుందని చెప్పవచ్చు. అలాగే ఫార్మా, బయోటెక్, లైఫ్‌సైన్సెస్, హెల్త్–టెక్, మెడ్‌టెక్ తదితర రంగాల్లో కొత్త స్టార్టప్‌ల ఆవిష్కరణలకూ ఇది వేదిక కానున్నది. కాగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే బయో ఏషియా సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించడంపట్ల తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా దేశీయ, ప్రపంచ లైఫ్‌సైన్సెస్, దాని అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈసారి సదస్సుకు అనేకమంది గ్లోబల్ సీఈవోలు మొదటిసారి హాజరవుతున్నారని తెలిపారు. సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ




తీసుకున్నట్టు మంత్రి వివరించారు. భాగస్వామ్యంలో..ఈ సదస్సు నిర్వహణలో మొదటిసారి రాష్ట్ర ప్రభుత్వంతోపాటు 5 ప్రముఖ కంపెనీలు భాగస్వామ్యమవుతున్నాయి. నోవార్టిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, బ్రిస్టల్ మైయర్స్ స్కిబ్, లారస్ ల్యాబ్స్, సాయి లైఫ్‌సైన్సెస్ కంపెనీలు హోస్ట్‌లుగా వ్యవహరించేందుకు ముందుకొచ్చినట్టు సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. లైఫ్‌సైన్సెస్ రంగంలో భారత్‌ను, తెలంగాణను ప్రపంచ కేంద్రంగా నిలబట్టే లక్ష్యంతో ఈసారి బయోఏషియా సదస్సు జరగనున్నది. సదస్సులో భాగంగా హెల్త్‌కేర్, టెక్నాలజీ రంగాలకు చెందిన ప్రముఖులచే చర్చలు ఉంటాయి. గత సదస్సుల్లో పలువురు నోబెల్ బహుమతి విజేతలు, వివిధ దిగ్గజ కంపెనీల అధిపతులు పాల్గొన్నారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్, మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, జాన్సన్ అండ్ జాన్సన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అలెక్స్ గోర్స్కీ తదితరులు సదస్సులో పాల్గొనే వారిలో ఉన్నారు.

జీనోమ్ వ్యాలీకి..బయోఏషియా సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ప్రతినిధులు సోమవారం శామీర్‌పేట్‌లోని జీనోమ్ వ్యాలీని సందర్శించారు. సుమారు 200 మంది జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఐకేపీ నాలెడ్జ్ పార్క్ (ఇంక్యుబేషన్ సెంటర్), నియోవెంటేజ్ (తక్షశిల) మల్టీ ట్యాలెంటెడ్ ఫెసిలిటీ, భారత్ బయోటెక్, బయోలాజికల్ ఈ లిమిటెడ్, సాయి లైఫ్‌సైన్సెస్ తదితర కంపెనీలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రం లైఫ్‌సైన్సెస్ రంగంలో సాధించిన అభివృద్ధిని, విజయవంతంగా కొన సాగుతున్న ఇండస్ట్రియల్ క్లస్టర్లను ప్రతినిధులు కొనియాడారు. కాగా, మంగళ, బుధ వారాల్లో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుంది. చివరి రోజు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన స్టార్టప్‌లకు అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# బైజూస్ ఖాతాల తనిఖీ.. తదుపరి చర్యలకోసమేనట!

**న్యూఢిల్లీ :** తీవ్ర వివాదంలో చిక్కుకున్న ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ పుస్తకాలు తనిఖీ చేసి, నివేదిక సమర్పించాలంటూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన ఫీల్డ్ ఆఫీసర్లను ఆదేశించింది. కంపెనీల చట్టాన్ని అమలు చేసే ఈ శాఖ తన ప్రాంతీయ కార్యాలయం నుంచి నివేదిక అందిన అనంతరం బైజూస్‌పై తదుపరి చర్యలు చేపట్టనున్నట్టు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి ఒకరు సోమవారం వెల్లడించారు.

బైజూస్ బ్రాండ్‌నేమ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మాతృసంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ (బెంగళూరు రిజిస్టర్డ్)పై దర్యాప్తు జరపాలంటూ 2023 జూలై లోనే మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రీజనల్ డైరెక్టర్ కార్యాల యాన్ని ఆదేశించింది. అప్పట్లో కంపెనీ ఆడిటర్ రాజీనామా చేయ డం, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను సమర్పిం చకపోవడం తదితర పరిణామాలపై దర్యాప్తును ఆదేశించగా, తాజాగా కంపెనీ పుస్తకాల్ని తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని కోరిన ట్టు అధికారి వెల్లడించారు.

కోరిన డాక్యుమెంట్లు ఇస్తున్నాం

కంపెనీపై ప్రస్తుతం కొనసాగుతున్న తనిఖీలకు సంబంధించి



ఎప్పటికప్పుడు సమచారాన్ని, డాక్యుమెంట్లను రీజనల్ డైరెక్టర్ కోరుతున్నారని, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు వివిధ డాక్యుమెంట్లతో సహా అవసరమైన సహకారాన్ని పూర్తిగా అందిస్తున్నట్లు బైజూస్ ప్రతినిధి చెప్పారు. అడ్వయిజరీ కౌన్సిల్ ఏర్పాటుతో సహా కంపెనీలో కార్పొరేట్ గవర్నెన్స్ అమలుకు తీసు కున్న చర్యల్ని తెలియచేశామని ఆ ప్రతినిధి వివరి ంచారు. రంగంలోకి దిగిన ఐసీఏఐమరోవైపు ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) కూడా బైజూస్ కొన్ని ఆర్థిక సంవత్సరాల్లో సమర్పించిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌ను పరిశీలిస్తున్నది. బైజూస్ కేసు ప్రాసెస్‌లో ఉన్నదని ఐసీఏఐ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్ అగర్వాల్ తెలిపారు. 2022 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్టేట్‌మెంట్‌ను పూర్తిచేశామని, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌వోసీ)కి ఫైల్ చేశామని బైజూస్ ప్రతినిధి వెల్లడించారు. వ్యవస్థాపకుడు, సీఈవో బైజూ రవీంద్రన్‌ను, ఆయన కుటుంబ సభ్యుల్ని యాజమాన్య స్థానాల నుంచి, డైరెక్టర్ల బోర్డు నుంచి తొలగించాలంటూ ఇటీవల జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశం (ఈజీఎం)లో ఆ సంస్థలో 32 శాతం వాటా ఉన్న షేర్‌హోల్డర్లు ఓటు చేసిన సంగతి తెలిసిందే. అయితే రవీంద్రన్, ఆయన సతీమణి, సోదరుడు ఈజీఎంకు హాజరుకానందున తీర్మానం చెల్లదంటూ బైజూస్ వాదించిన విషయం విది తమే. మరోవైపు ఈజీఎం తీర్మానాన్ని తమ తదుపరి విచారణ మార్చి 13 వరకూ ఆమోదించరాదని కర్నాటక హైకోర్టు ఆదేశించింది.

## విపక్ష కూటమి నుంచి బయటకు రాకుంటే కేజ్రీవాల్ అరెస్ట్

# : బీజేపీ తీరుపై ఆప్ ఫైర్

**న్యూఢిల్లీ :** మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ తాజా సమన్ల నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఆప్ స్పందించింది. విపక్ష ఇండి యా కూటమి నుంచి బయటపడకుంటే ఆప్ అధినేత కేజ్రీవాల్ అరెస్ట్ తప్పదని కేంద్రంలో బీజేపీ సారధ్యంలోని మోదీ ప్రభుత్వం తమకు



సంకేతాలు పంపుతోందని ఆప్ నేత దిలీప్ పాండే ఆరోపించారు. మార్చి 4న విచారణకు హాజరు కావాలని కేజ్రీవాల్‌కు ఈడీ ఎనిమిదో సారి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈడీ ఎందుకు ఇంతగా కేజ్రీవాల్‌ను వెంటాడుతున్నదనేది ప్రతి ఒక్కరికీ తెలుసని పాండే పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఇప్పటికే కోర్టులో పెండింగ్‌లో ఉందని, కోర్టు నిర్ణయం వచ్చేవరకూ ఈడీ ఎందుకు వేచిచూడలేకపోతోందని ఆయన ప్రశ్నించారు. ఇండియా అలయన్స్ నుంచి తాము బయటకు రావాలని బీజేపీ కోరుకుంటోందని, లేకుంటే కేజ్రీవాల్ జైల్‌లో ఉంటారని తమకు చెప్పేందుకు ప్రయత్నిస్తోందని పాండే కాషాయ పార్టీని దుయ్యబట్టారు. తాము ఇండియా అలయన్స్‌ను వీడమని, తమపై ఎంత ఒత్తిడి ఉన్నా తాము విపక్ష కూటమి నుంచి బయటకు రామని ఆప్ నేత స్పష్టం చేశారు.

# టీఎస్ లాసెట్, పీజీఎల్‌సెట్-2024 షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్ :** మూడేండ్లు, ఐదేండ్ల లా కోర్సులతో పాటు ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ లాసెట్, పీజీఎల్‌సెట్ –2024 షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 28వ తేదీన లాసెట్, పీజీ ఎల్‌సెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 1వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరి ంచనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 15.టీఎస్ లాసెట్ దరఖాస్తు రుసుం రూ. 900. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 600గా నిర్ణయించారు. టీఎస్ పీజీఎల్‌సెట్ దరఖాస్తు రుసుం రూ. 1100. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 900గా నిర్ణయించారు. రూ. 500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 25వ తేదీ లోపు, రూ. 1000 ఆలస్య రుసుంతో మే 5వ తేదీ లోపు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో మే 15 లోపు, రూ. 4 వేల ఆలస్య రుసుంతో మే 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 20 నుంచి 25వ తేదీ మధ్యలో దరఖాస్తులను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. మే 30 నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. లాసెట్, పీజీఎల్‌సెట్ రాతపరీక్షలను జూన్ 3వ తేదీన కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. మూడేండ్ల కోర్సులో చేరేవారికి ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఐదేండ్లు, పీజీఎల్‌సెట్ రాతపరీక్ష మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రాథమిక కీని జూన్ 6న విడుదల చేయనున్నారు.

## విచక్షణాధికారం మేరకే ఎమ్మెల్యేలపై వేటు

# : ఏపీ స్పీకర్ తమ్మినేని

**అమరావతి :** ఏపీలో పార్టీ ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలపై వేటు వేసిన ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం మరోసారి స్పందించారు. తనకున్న విచక్షణాధికారం మేరకు వేటు నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఫిరాయింపులకు స్థానం లేదని పేర్కొన్నారు. ఎవరైనా పార్టీ ఫిరాయింపులకు



పాల్పడితే వేటు తప్పదని అన్నారు. వైసీపీ, టీడీపీకిచెందిన 8 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని వారికి సమయం ఇచ్చినా విచారణకు హాజరుకాలేదని వెల్లడించారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలు న్యా యస్థానాలకు వెళ్లినా కూడా తాను తీసుకున్న నిర్ణయం ఫైనలని తేల్చి చెప్పారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికై పార్టీ ఫిరాయించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్ నియోజకవర్గం), ఉండవల్లి శ్రీదేవి (తాడికొండ), మేకపాటి చంద్రశేఖరరెడ్డి (ఉదయగిరి), ఆనం రామనారాయణరెడ్డి (వెంకటగిరి) టీడీపీలో చేరారు. టీడీపీ నుంచి శాసన సభకు ఎన్నికై పార్టీకి దూరంగా ఉంటున్న వాసుపల్లి కరణం బలరాం (చీరాల), గణేష్‌కుమార్ (విశాఖ దక్షిణ), వల్లభనేని వంశీ (గన్నవరం), మద్దాల గిరి (గుంటూరు వెస్ట్) వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ, టీడీపీకి చెందిన నాయకులు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ సోమవారం రాత్రి స్పీకర్ ఆదేశాల మేరకు ఏపీ లెజిస్లేచర్ సెక్రటరీ జనరల్ పీపీకే రామాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు.

# సమతుల ఆహారం తీసుకోండిలా..!



**హైదరాబాద్ :** బరువు తగ్గడానికి చాలా మంది రైస్‌ను వదిలేసి రోటీలు తినడం లేదంటే ఫాస్టింగ్ వంటివి చేస్తుంటారు. కఠిన ఆహార నియమాలు పాటించినా ఆశించిన ఫలితాలు రావడం లేదని నిరాసక్తత వ్యక్తం చేస్తుంటారు. అయితే సంప్రదాయ మన ఆహార పద్ధతులను పాటిస్తూ మన భోజనాన్ని ఆస్వాదిస్తునే సమతూకం పాటించడం ద్వారా బరువు తగ్గడం సహా ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చని డైటీషియన్లు సూచిస్తున్నారు. బరువు తగ్గి ఆరోగ్యంగా ఉండేందుకు మనం ఏం తింటున్నామో దాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదని న్యూట్రిషనిస్ట్ అపూర్వ అగర్వాల్ చెబుతున్నారు. మన దేశీ ఫుడ్‌ను సమతూకంతో తీసుకుంటున్నామా లేదా అనేదే ప్రధానమని చెబుతున్నారు. మనం తీసుకునే ఆహారంలో రైస్, రోటీ, సబ్జి, దాల్, మాంసం, మసాలా దినుసులు, పెరుగు వంటి శరీరానికి అవసరమైన అన్ని పోషకాలతో కూడిన సంపూర్ణ ఆహారం దాగుందని అంటారామె. పప్పులో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు రెండూ ఉండగా, పెరుగులో ప్రొటీన్, కార్బ్స్, కొవ్వు కూడా ఉంటుందని, ఇక రైస్, రోటీ, కూరగాయల్లో ఫైబర్ ఉంటుందని అపూర్వ అగర్వాల్ వివరించారు. కార్బోహైడ్రేట్ ఆహారంమనం తీసుకునే ఆహారంలో నాలుగింట ఓ వంతుకు మించి కార్బోహైడ్రేట్లు ఉండకుండా చూసుకోవాలి. పప్పు, రైస్ కలిపి తీసుకుంటే మోతాదు మించకుండా చూసుకోవాలి. నాలుగో వంతుకు మించి కార్బోహైడ్రేట్స్ ఆహారంలో భాగంగా తీసుకోకూడదు. కూరగాయలుమనం తీసుకునే ఆహారంలో ఉడికించిన, వండిన కూరగాయలను విధిగా ఉండేలా చూసుకోవాలి. సగం ప్లేట్‌లో కూరగాయల పోర్షన్ ఉండాలి. ప్రొటీన్‌జిమన రోజువారీ ఆహారంలో ప్రొటీన్ అత్యంత కీలకం. గుడ్లు, పప్పుధాన్యాలు, పాలు, ఇలా ప్రొటీన్‌తో కూడిన ఆహారం ప్లేట్ చూసుకోవాలి.

# పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం



**కొరిసపాడు :** కొరిసపాడు ప్రాథమిక వైద్యశాల పరిధిలో మార్చి 3వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం సమగ్రవంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలియజేశారు. కొరిశపాడు వైద్యశాల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, స్లం ప్రాంతాలతో కలిపి 1572 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయునట్లు ఆయన తెలిపారు. స్లం ప్రాంతాలలోని చిన్నారుల కోసం ప్రత్యేకంగా మొబైల్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం అనంతరం 4,5 తేదీలలో తమ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించుకొని వారిని గుర్తించి, పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి పోలియో రహిత సమాజానికి కృషి చేయాలని డాక్టర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు.

# 100 ఎకరాలలో సిద్ధం సభకు ఏర్పాట్లు



**కొరిసపాడు:** కొరిసపాడు మండలం గుడిపాడు వద్ద మార్చి 3వ తేదీన సిద్ధం ముగింపు సభ జరగనున్న నేపథ్యంలో మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. హెలికాప్టర్ ల్యాండింగ్ వద్ద తీసుకోవలసిన చర్యలను గురించి ఆయన పోలీస్ అధికారులకు సూచించారు. సభా



ప్రాంగణం వద్ద భద్రత ఏర్పాట్లపై ఎస్పీ చర్చించారు. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ మళ్లింపు పై తగు చర్యలు ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ 100 ఎకరాలలో సిద్ధం సభ జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సభ దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు వకుల్ జిందాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేష్, అద్దంకి రూరల్, సర్కిల్ సిఐలు, శివరామ కృష్ణారెడ్డి, కృష్ణయ్య, మెదరమెట్ల ఎస్సై చంద్రశేఖర్, పంగులూరు ఎస్సై తిరుపతిరావు, చీరాల టూ టౌన్, వన్ టౌన్ ఎస్సైలు వెంకటేశ్వర్లు, శివకుమార్ లు పాల్గొన్నారు.

# అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పులిపాటి హేబేలు



**అద్దంకి:** అద్దంకి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా తనను తమ అధినేత జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ తొలి జాబితాలో ప్రకటించడం సంతోషంగా ఉందని అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త హేబేలు సోమవారం అద్దంకిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. తన పై నమ్మకం ఉంచి అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపిక చేసిన జడ శ్రావణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.
అద్దంకి నియోజకవర్గం లో సమస్యలను ప్రజాక్షేత్రంలో ఎండగడతానని హేబేలు తెలియజేశారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినట్లుగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఎల్లప్పుడు అద్దంకి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పై పోరాడుతానని హేబేలు స్పష్టం చేశారు. అద్దంకి ప్రజలు తనను ఆదరించవలసిందిగా కోరుతున్నట్టు హేబెలు తెలిపారు.

# క్షతగాత్రులను పరామర్శించిన వైసీపీ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్





**పుల్లలచెరువు :** మండలంలోని మర్రివేముల గ్రామంలో మిర్చి కూలీల ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడి పలువురు తీవ్ర గాయాలను సంఘటన తెలిసిందే. తీవ్ర గాయాల పాలై క్షతగాత్రులు వినుకొండ కొమ్మినేని మాధవరావు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు మంగళవారం నాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి , మర్రి వేమూల వైసీపీ నాయకుడు ఎల్లారెడ్డి రోసిరెడ్డి మంగళవారం నాడు క్షతగాత్రులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్షతగాత్రులకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఉమ్మడి ప్రకాశం పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక



**సింగరాయకొండ :** మండలంలోని పాకాల గ్రామం నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ తెలిపారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన క్రీడాకారులలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సి.హెచ్. పుల్లయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 3 నుండి 5 వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి. హజరత్తయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలు తిరుపతిరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఎం నరేంద్ర రెడ్డి, వై రాజశేఖర్ రెడ్డి, యశ్వంత్, పి .సాయి, ఏ సుబ్బారెడ్డి, పి బాలకృష్ణారెడ్డి, ఏ.వెంకటేశ్వర రెడ్డి, ఏ?అనిల్ రెడ్డి, జి.మల్లికార్జున్ రెడ్డి, జి.తేజ, జి.రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి.వెంకట రమణ వివరాలు ప్రకటించడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ బి. ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీలు వై. శ్రీనివాసులు, కె.అంకయ్య %బావీజ% చైర్మన్ ఈ. మాధవరావు మరియు నాయకులు కె. కృష్ణారెడ్డి ,జి.గోవర్ధన్, వి. తాతయ్య, బుజ్జమ్మ గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సేవలు శభాష్ అంటున్న మండల ప్రజలు





**పెద్దారవీడు :** మండలంలోని పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైద్యశాలలపై నమ్మకం ఏర్పరుస్తున్నారు..
మంగళవారం పెద్దారవీడు గ్రామం లోని చెంచుగూడెం నందు వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమంను వైద్యాధికారి డాక్టర్ రవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు మురుగు కాలవాల్లో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగా చూసుకోవాలని పాత టైర్లు, కొబ్బరి బొండాలను తగలబెట్టాలని లేనిచో వాటిలో నీరు నిలవండి దోమల ఉత్పత్తికి కారణం అవుతుందని తెలియజేసినారు. ఈ సందర్భంగా చెంచు గూడెంలోని ప్రభుత్వ పాఠశాల ని పర్యవేక్షించి పిల్లలకు అవసరమైన మందులు మరియు సిరప్ లు అందించినారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుభాని ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి, ఆశ కార్యకర్త మేరీ, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు సాగు చేసే పంటలపై శిక్షణ : మండల వ్యవసాయ అధికారి





**పెద్దారవీడు :** మండలం లోని పెద్దారవీడు దేవరాజు గట్టు రైతు భరోసా కేంద్రాల పరిధి లోని రైతు ఉత్పత్తి దారుల సంఘాల రైతులకు వారు సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు స్థానిక మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి అధ్యక్షత వహించారు. జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు నుండి వచ్చిన వ్యవసాయ అధికారులు శైలజ మరియు వెంకట శేషమ్మ లు వివిధ పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు అయిన విత్తనశుద్ధి ,జీవన ఎరువు వాడకం ,పచ్చి రొట్ట ఎరువులు ప్రాముఖ్యత వంటి విషయాలు రైతులకు తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి కే.బుజ్జి బాయి రైతు ఉత్పత్తి దారు సంఘాల ఏర్పాటు మరియు పద్ధతి మరియు ప్రయోజ నాలు,ఇతర వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో వున్న వివిధ పథకాలును రైతులతో చర్చిం చారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ రాణి రైతు వారి పంటల వాట్సాప్ గ్రూపులు ద్వారా సాంకేతిక సమాచారాన్ని రైతులకు ఈ విధం గా చేరవేస్తాము అనే విషయాన్ని తెలి పారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీమతి .శేషమ్మ కంది , మినుము,శనగ ,పొగాకు మరియు మిరప సాగు పంటల లో వచ్చే పురుగులు తెగుళ్లు మరియు యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ,పెద్దారవీడు , దేవరాజు గట్టు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ఆది. లక్ష్మి, చిన్న మరియు మరియు రైతులు పాల్గోన్నారు.

# మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు







**కందుకూరు :** పట్టణంలోని 2వ వార్డులో, ఒంగోలు వారి చైతన్య కార్డియాక్ సెంటర్ మరియు స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. క్యాంప్ నిర్వాహకులు వైఎల్ నారాయణ, సహజానందం, సిబ్బందిని నాగేశ్వరరావు అభినందించారు. ఇలాంటి క్యాంపులు నిర్వహించడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఉచిత మెడికల్ క్యాంపుకు ప్రజలు భారీగా తల్లి రావడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించినందుకు ఇంటూరి నాగేశ్వరావుని అభినందించడం జరిగింది. అంతేకాకుండా మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు కూడా ఇంటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత మెడికల్ క్యాంపులోకాలనీవాసులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత





**అద్దంకి :** తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన భాను ప్రకాష్, మణికేశ్వరం గ్రామానికి చెందిన మందా తిమోతిలు సుమారు 20 రోజుల క్రితం అద్దంకిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం సిఐ కృష్ణయ్య వాటిని తిరిగి బాధితులకు అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మొబైల్ ఫోన్లను కనుగొనడం జరిగిందని సిఐ చెప్పారు. ఈ సందర్భంగా అతి తక్కువ సమయంలో మొబైల్ ఫోన్లను కనుగొని తమకు అప్పగించిన సిఐ కృష్ణయ్య మరియు పోలీస్ పోలీస్ సిబ్బందికి వారు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ఫోన్లను చేదించిన కానిస్టేబుల్ బ్రహ్మయ్యను సిఐ అభినందించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం : సర్పంచ్ బ్రహ్మయ్య






**కందుకూరు :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వరం లాంటిదని కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం కొండి కందు కూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ 2 కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన , ఎంపీడీవో ప్రమీల రాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడు తూ దీర్ఘకాలిక, అనారోగ్యంతో బాధప డుతూ ఇతర ప్రాంతాలకు వెళ్ళలేని రోగులకు వైద్య సేవలు అందుబాటు లోకి తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికీ మరియు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం కు సుమారు 560 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఎంపీడీవో ప్రమీల రాణి మాట్లాడుతూ కొండి కందుకూరు గ్రామంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య ఒకే చోట సచి వాలయం, ఆర్ బి కే, విలేజ్ క్లినిక్ సెంటర్ మరియు పాలకేంద్రం లను గ్రామ ప్రజలకు అందుబా టులో ఉండేలా నిర్మించటం మరియు ఆహ్లాదకరం ఉట్టిపడేలా సచివాలయ పరిధిలో ఉన్న గోడల చుట్టూ సిమెంట్ రోడ్డు అరుగుల నిర్మాణం పూర్తి చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ (పిఆర్ ఆర్ డి) చంద్రసేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు రషీద్ , స్వప్న , రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది క్యాంపుకు హాజరైన డాక్టర్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణ కుమారి,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ తులసీరామ్,ఆప్తమాలజిస్ట్ మురళీకృష్ణ రెడ్డి మరియు వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మేకల నారాయణరెడ్డి మృతికి నివాళులు అర్పించిన అన్నా కృష్ణచైతన్య

**తర్లపాడు :** మండలంలోని మేకల వారి పల్లె టోల్ గెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మేకలవారి పల్లె గ్రామనికి చెందిన నారాయణ రెడ్డి మరణించడంతో వారిభౌతిక కాయానికి నివాళులు అర్పించిన గిద్దలూరు శాసన సభ్యులు ,మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఏ కష్టం వచ్చి ముందు ఉంటామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీపీ భూ లక్ష్మీ రామ సుబ్బారెడ్డి మరియు పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.




# లోక్‌సభ ఎన్నికల బరిలో అక్షయ్ కుమార్..?

## చాందినీచౌక్ నుంచి బరిలో దింపే యోచనలో బీజేపీ

లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. మరో పది రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ కూడా విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశాయి. ఇక దేశరాజధాని ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగా మారబోతున్నాయి. అక్కడ అధికార ఆప్, కాంగ్రెస్ పార్టీల మధ్య పొత్తు కుదిరిన విషయం తెలిసిందే. ఢిల్లీలో మొత్తం 7 లోక్‌సభ స్థానాలు ఉండగా ఆప్ నాలుగింట్లో, కాంగ్రెస్ మూడింట్లో బరిలోకి దిగబోతోంది.

గత ఎన్నికల్లో ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సారి ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ఆప్, కాంగ్రెస్ పార్టీలు పొత్తు కుదుర్చుకున్నాయి. కానీ, బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో కూడా ఢిల్లీని క్లీన్‌స్వీప్ చేయాలని చూస్తోంది. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్‌కి గట్టి పోటీ ఇచ్చేందుకు ఏడు స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే ఓ లోక్‌సభ స్థానం నుంచి స్టార్ నటుడిని బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. స్థానికతను దృష్టిలో ఉంచుకొని బాలీవుడ్ యాక్షన్ హీరో అక్షయ్ కుమార్ లోక్‌సభ బరిలో నిలపబోతోందని సమాచారం. చాందినీ చౌక్ నుంచి అక్షయ్ పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే పార్టీ నేతలు అక్ష య్‌ను ఒకసారి సంప్రదించారని సదరు కథనాలు



వెల్లడించాయి. అయితే, దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.

# మహాభారతం నుంచి మొదలు..

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది.

తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# రిపోర్టర్ లక్ష్మిగా అలరిస్తా

## 'హీరోయిన్ కావాలనేది నా చిన్ననాటి కల

'హీరోయిన్ కావాలనేది నా చిన్ననాటి కల. సినిమాలంటే పిచ్చి. అందుకే ఎంతో కష్టపడి సినిమాల్లోకి వచ్చాను. నా కల నిజమైనందుకు దేవుడికి థాంక్స్ చెప్పుకుంటున్నాను' అంటున్నది ఢిల్లీ భామ రాశి సింగ్. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'భూతద్దం భాస్కర్ నారాయణ'. శివ కందుకూరి కథానా య కుడిగా నటించిన ఈ చిత్రానికి పురుషోత్తం రాజ్ దర్శకుడు. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మాతలు. మార్చి 1న సినిమా విడు దలకానుంది. ఈ సందర్భంగా రాశి విలేకరులతో ముచ్చ టించింది. 'మాది రాయపూర్. ఢిల్లీ యూనివర్సిటీలో చదువు కున్నాను. ఏడాది కాలంపాటు ఎయిర్ హోస్టెస్‌గా చేశాను. సంతోశ్‌శోభన్ 'ప్రేమ్‌కుమార్' ఓటీటీ ఫిల్మ్‌తో హీరోయిన్ అయ్యాను.



ఆహాలో 'పాపం పసివాడు' చేశాను. వాటిల్లో నా నటన నచ్చే కథానాయికగా తీసుకున్నారు దర్శకుడు శివ కందుకూరి' అని తెలిపారు రాశి. ఇంకా చెబుతూ ' ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి. గాళ్ నెక్ట్స్ డోర్ లాంటి పాత్ర.

ప్రెస్ రిపోర్టర్‌గా కనిపి స్తా ను. కథలో నా పాత్ర చాలా బలంగా ఉంటుంది. రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు ఈ సినిమాను తెరెక్కించాడు. ట్విస్టు మాక్స్‌ని అస్సలు ఊహించలేరు' అని చెప్పారు. హైదరాబాద్, టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ.. ఈ రెండూ తనకు చాలా ఇష్టమని, అందుకే ముంబయి నుండి వచ్చి ఇక్కడే సెటిల్ అయ్యానని, తెలుగు కూడా నేర్చుకుంటున్నానని రాశిసింగ్ చెప్పుకొచ్చింది.

# వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు



సమంత తెలుగుతెరకు పరిచయమై నిన్నటికి సరిగ్గా పధ్నాలుగేళ్లు. 14ఏళ్ల క్రితం అదే రోజున 'ఏ మాయ చేశావే' విడుదలైంది. అందులో సమంతను చూసి యువతరం హృదయాలు బరువెక్కాయి. అయితే.. తను తెలుగు సినిమాను ఏలు తుందని మాత్రం అప్పుడు ఎవరూ ఊహించలేదు. తొలి సినిమాలో క్లాస్‌గా కనిపించిన సామ్.. కాలక్రమేణ మాస్ హీరోయిన్‌గా వెండితెరపై మెరుపులు మెరిపించింది. ముఖ్యంగా 'రంగస్థలం'లో తాను నటించిన రామలక్ష్మి పాత్ర అయితే.. నెక్ట్స్ లెవల్. కెరీర్ 14ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను నటించిన పాత్రల గురి ంచి అభిమానులతో ముచ్చటించారు సామ్. రామలక్ష్మి పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'ఆ పాత్రకు నన్ను అనుకోగానే సుకుమార్ టీమ్‌లోనే చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారట. ఎందుకంటే రామలక్ష్మి పల్లెటూరి అమ్మాయి. నేను అప్పటివరకూ చేసిన పాత్రలన్నీ రామలక్ష్మికి పూర్తి భిన్నమైనవి. రామలక్ష్మి మాటతీరు.. ఆటిట్యూట్ అంతా భిన్నంగా ఉంటాయి. అందుకే వాళ్లు నాలో రామలక్ష్మిని చూడలేకపోయారు. కానీ సుకుమార్ చూశారు. కాబట్టే ప్రపంచం చూసింది.


# రాడిసన్ హొటల్ డ్రగ్స్ పార్టీలో డైరెక్టర్ క్రిష్..

## నిర్ధారించిన పోలీసులు

గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతోపాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.

హైదరాబాద్‌లోని స్టార్ హొా టల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరి శ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు.

ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి



కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు.

సినిమా నిర్మాతగానూ వ్యవహ రిస్తు న్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలి పారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కే సులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

# సినీ లవర్స్‌కు గుడ్‌న్యూస్..

## ఇక ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో మహేశ్‌బాబు మల్టీప్లెక్స్




సినిమాలు అనగానే ఆర్టీసీ క్రాస్ రోడ్డు గుర్తుకొస్తుంది. కొత్త సినిమా రిలీజ్ అయిందంటే చాలు.. అక్కడ వేల సంఖ్యలో జనాలు వాలిపోతుంటారు. ఎందుకంటే.. ఆ అడ్డాలో ఒకప్పుడు దాదాపు పదిహేనుకు పైగా థియేటర్లు ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య కాస్త తగ్గింది. అయినప్పటికీ ఆ క్రేజ్ తగ్గలేదు. తమ అభిమాన హీరోల సినిమాలు విడుదలైన రోజు.. పటాకులు, బ్యాండ్ మోతలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. అంతేకాదు.. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఉన్న థియేటర్లలో చాలా సినిమాలు వంద రోజులకు పైగా ఆడాయి. పలు సినిమాలు సిల్వర్ జూబ్లీ వేడుకలను కూడా నమోదు చేసుకున్నాయి. అంతటి ప్రత్యేకత ఉన్న ఆర్టీసీ క్రాస్ రోడ్డులో మరో ప్రత్యేకత సంతరించుకోబోతోంది. లఅదేంటంటే.. ప్రిన్స్ మహేశ్ బాబు ఏఎంబీ క్లాసిక్‌ను సినీ లవర్స్ ముందుకు తీసుకురాబోతున్నారట. అందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సుదర్శన్ 70 ఎంఎం స్థానంలో ఏఎంబీ క్లాసిక్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మొత్తం 7 స్క్రీన్లతో మల్టీప్లెక్స్‌ను సినీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీనికి ఏఎంబీ క్లాసిక్ అని నామకరణం చేస్తున్నట్లు కటౌట్‌లో రాసి ఉంది. ఏసియన్ గ్రూప్ భాగస్వామ్యంలో ఇది నడవనుంది. ఏఎంబీ సినిమాస్ మొదట 2018లో గచ్చిబౌలిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో ఇప్పటి వరకు సింగిల్ స్క్రీన్ మాత్రమే ఉంది. ఇప్పుడు ఏఎంబీ క్లాసిక్ ఏడు స్క్రీన్లతో అందుబాటులోకి వస్తుండడంతో సినీ లవర్స్‌కు పండుగే. ప్రస్తుతం నారాయణగూడ, కాచిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో శాంతి, సప్తగిరి, సుదర్శన్ 35, సంధ్య 70, సంధ్య 35, దేవి 70, తారకరామ, శ్రీ మయూరి, వెంకటరమణ ఈ ప్రాంతంలో ఉన్నాయి. ప్రస్తుతం ఏఎంబీ క్లాసిక్ నిర్మాణం రూపుదిద్దుకుంటున్న స్థానంలో ఉన్న సుదర్శన్ 70 ఎంఎంను 1970, ఆగస్టు 15న ప్రారంభించారు. నర్సింహులు అనే వ్యక్తి దీన్ని నడిపారు. అనేక సంవత్సరాల తర్వాత థియేటర్‌ను నడిపించలేని పరిస్థితి ఏర్పడింది. ఆర్థిక కష్టాలు వెంటాడటంతో ఆ థియేటర్‌ను 2010లో కూల్చేశారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com